
సమాలోచన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-06-2025 మంగళవారం

తెలంగాణలో 96మంది నేతలకు కీలక పదవులను కేటాయించిన కాంగ్రెస్



## ఏపీలో విద్యార్థి మిత్ర కిట్ లు రెడీ.. 12 నుంచి పంపిణీ



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం** విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం కూడా"విద్యార్థి మిత్ర కిట్" ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసింది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభమయ్యే సందర్భంలోనే విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 20లోపుగా పంపిణీ పూర్తి చేయాలని హెడ్మాస్టర్లకు సూచించింది. కిట్‌లో ఏమేమున్నాయంటే.. ఈ విద్యార్థి మిత్ర కిట్‌లో విద్యార్థులకు అవసరమైన అన్ని అవసరమైన వస్తువులు ఉంటాయి. అందులో రెండు జతల యూనిఫామ్లు, బెల్ట్, నోట్బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్సులు మరియు ఒక ఇంగ్లీష్ డిక్షనరీ లభ్యం అవుతాయి. విద్యార్థుల విద్యా ప్రయాణానికి వీటన్నీ ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ప్రతి కిట్‌పై రూ.2,279 వ్యయం ప్రతి విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు ఈ కిట్లు పంపిణీ చేయడానికి ఇప్పటికే మండలాలకు సరఫరా ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రయత్నాలతో పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగవుతాయని, పిల్లల్లో శాతం పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణలో 96మంది నేతలకు కీలక పదవులను కేటాయించిన కాంగ్రెస్



తెలంగాణ కమిటీలో కీలక పదవులు: 96 మంది నేతలకు అవకాశం తెలంగాణ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పార్టీ అధిష్ఠానం తెలంగాణలో మరో కీలక నిర్ణయం తీసుకుంటూ, 96 మంది నేతలకు తెలంగాణ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ జాబితాను విడుదల చేసింది. ఇటీవల ఐదు కమిటీలను ప్రకటించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తాజాగా 27 మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69 మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లిస్ట్‌లపై దృష్టి సారించి, వాటిని పూర్తి చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే మూడు కేబినెట్ బెర్త్‌లు పూర్తి చేసిన హస్తం పార్టీ, దాదాపు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ ఈ జాబితాను విడుదల చేసింది. ఈ నిర్ణయం పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, సంస్థాగత బలోపేతానికి దోహదపడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో యువతకు, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది.సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన: కీలక చర్చలు ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ అధిష్ఠానంతో కీలక చర్చలు జరుపుతున్నారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులతో పాటు పార్టీలో నెలకొన్న అసంతృప్తులపై కూడా అధిష్ఠానంతో ఆయన చర్చిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి, ఈరోజు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశం కానున్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పాలన, పథకాల అమలుతో పాటు పార్టీ పరిస్థితులు, సంస్థాగత ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అధిష్ఠానంతో ఆయన విస్తృతంగా చర్చలు జరుపుతారని సమాచారం. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధత వంటి అంశాలపై ఈ చర్చలు ప్రధానంగా కేంద్రీకరించబడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన, పార్టీ అధిష్ఠానంతో జరిపే చర్చలు తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపునకు దారితీసే అవకాశం ఉంది. సామాజిక న్యాయానికి పెద్ద పీట: మహిళలకు ప్రాధాన్యత కమిటీలో 96 మంది నేతలకు కీలక పదవులు కట్టబెట్టడం ద్వారా పార్టీలో సమతుల్యతను సాధించాలని అధిష్ఠానం భావిస్తోంది. తాజాగా ప్రకటించిన జాబితాలో కార్యవర్గంలో ఒక ఎంపీతో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించింది. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్యకు స్థానం కల్పించారు. అలాగే జనరల్ సెక్రెటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్నికారెడ్డి, మట్టా రాగమయిలకు అవకాశం లభించింది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక న్యాయానికి, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 27 మంది ఉపాధ్యక్షులలో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లింలకు 3 పదవులు కేటాయించారు. వీటిలో మొత్తం 67 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించడం విశేషం. అదేవిధంగా, 69 ప్రధాన కార్యదర్శి పదవులలో బీసీలకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇచ్చారు. త్వరలోనే వర్కింగ్ ప్రెసిడెంట్‌ల జాబితాపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కేటాయింపులు పార్టీలో అన్ని వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచుతాయని భావిస్తున్నారు. మంత్రి శాఖల కేటాయింపులు, అసంతృప్తులపై చర్చలు ఇప్పటికే తెలంగాణ కేబినెట్‌లో మూడు బెర్త్‌లను పూర్తి చేసిన అధిష్ఠానం వారికి శాఖల కేటాయింపుపై దృష్టి పెట్టింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి నూతన మంత్రులకు శాఖల కేటాయింపు, పోర్ట్‌ఫోలియోల మార్పులు, అసంతృప్తులపై కీలక చర్చలు జరిపారు. ప్రస్తుతం సీఎం దగ్గర ఉన్న పలు కీలక శాఖలను ఇతర మంత్రులకు కేటాయించే అంశంపై కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా చర్చించారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలో మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మంత్రుల దగ్గర ఉన్న శాఖలు, గత 18 నెలలుగా వారి పనితీరుపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖల సమాచారాన్ని కేసీ వేణుగోపాల్‌కు అందించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం >> 2


## అర్చక ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్



అర్చక ఉద్యోగుల మరణించిన తర్వాత వారి కుటుంబాలకు ఇచ్చే అంతిమ సంస్కార ఖర్చులను కూడా ప్రభుత్వం పెంచింది. గతంలో ఈ కోసం రూ.20,000 అందించగా, ఇప్పుడు దానిని రూ.30,000కు పెంచినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. అర్చకుల సేవలను గౌరవిస్తూ, వారి కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అంగీకరంగా ఉన్నదని ఆమె పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుడ్ న్యూస్ అందింది. ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంతో ఇప్పటివరకు రూ.4 లక్షలుగా ఉన్న గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.8 లక్షల వరకు పెంచినట్టు ప్రకటించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13,700 మంది అర్చకులు మరియు ఇతర ఆలయ ఉద్యోగులు లబ్ధిపొందనున్నారు. అర్చక సంక్షేమ నిధి ఏర్పాటు అర్చకుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తున్నట్టు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ నిధి ద్వారా అర్చకులకు భవిష్యత్తులో మరిన్ని భద్రతా తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆలయాల్లో పని చేస్తున్న అర్చకుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం దీని ముఖ్య ఉద్దేశం. అంతిమ సంస్కార ఖర్చులకు ఆర్థిక సహాయం పెంపు

## తెలుగు రాష్ట్రాల కు భారీ వర్ష సూచన



తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతావరణ పరిస్థితులు: ద్రోణి ప్రభావంతో వర్షాలు, ఎండలు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం విచిత్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు రుతుపవనాల మందగమనం కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి, ఉష్ణోగ్రతలు భీకరంగా నమోదవుతున్నాయి. దీనితో జనం ఉక్కపోత, వడగాల్పులతో అల్లాడిపోతున్నారు. సగటు పగటి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మరోవైపు, కొన్ని ప్రాంతాల్లో మాత్రం మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి, ఇది కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. ఈ అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో, వాతావరణ శాఖ ఒక కీలక ప్రకటనను జారీ చేసింది. ద్రోణి ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ద్రోణి మధ్యప్రదేశ్ విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టం నుండి 0.9 కి మీ ఎత్తులో ద్రోణి ఏర్పడింది. దీంతో పాటు ఉత్తర తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్రమట్టం నుండి 3.1 నుండి 4.5 కి మీ మధ్యలో మరొక ద్రోణి ఏర్పడిందని.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాతావరణ తెలంగాణలో వీస్తున్న పశ్చిమ - వాయువ్య దిశలో గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభా వంతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ లో వర్షాల ప్రభావం, ఉష్ణో గ్రతలు తెలంగాణ లో ప్రస్తు తం పశ్చిమ-వాయువ్య దిశలో గాలులు వీస్తున్నాయి. >> 2

## ఆధారాలున్నాయంటూ బుద్ధి మార్చుకోని జర్నలిస్ట్ కృష్ణంరాజు..





తప్పు తెలిసినా మారకపోవడం వింతే. కానీ జర్నలిస్ట్ కృష్ణంరాజు మాత్రం అదే చేస్తున్నారు. అమరావతి మహిళలపై గతంలో చేసిన వ్యాఖ్యలపై ఆయన ఎలాంటి పశ్చాత్తాపం చూపలేదు. బదులుగా, తన మాటలు సమర్థించేందుకు మరో వివాదాస్పద వీడియో విడుదల చేశారు. ఈ వీడియోను "ఏపీటీవీ జర్నలిస్ట్" అనే యూట్యూబ్ చానెల్ ద్వారా రిలీజ్ చేశారు. దీని నిడివి సుమారు 8 నిమిషాల 42 సెకన్లు. ఇందులో గతంలో ఎప్పుడో జరిగిన వ్యభిచార గృహాలపై పోలీసు దాడుల వార్తలను చూపించారు. అమరావతికి నచ్చని ముద్ర వేసే ప్రయత్నమే ఇది అనిపిస్తోంది. కృష్ణంరాజు చర్యలు ప్రజల మధ్య చిచ్చు రేపేందుకు మార్గం వేసినట్టుగా అనిపిస్తోంది. ఇప్పటికే ఆయన వ్యాఖ్యలపై కేసులు నమోదయ్యాయి. అయినా సరే, వెనకడుగు వేయడంలేదు. ఇది ఆయన ఉద్దేశపూర్వక విధానాన్ని చూపిస్తోంది. దేశ వ్యాప్తంగా జరిగే సంఘటనలు కేవలం అమరావతికేే? వ్యభిచార దాడులు, అరెస్టులు దేశమంతటా జరుగుతుంటాయి. ప్రతి నగరంలో ఈవిధమైన సంఘటనలు నమోదవుతూనే ఉంటాయి. కానీ కృష్ణంరాజు మాత్రం కేవలం అమరావతిని టార్గెట్ చేస్తున్నారు. ఇది ఆయన ఉద్దేశ్యంపై అనుమానాలు కలిగిస్తోంది. అమరావతిని బ్లేమ్ చేయాలనే లక్ష్యమా? ఈ వీడియోపై నెటిజన్లు మండిపడుతున్నారు. అమరావతిని బ్లేమ్ చేసి ప్రతిష దెబ్బతీయాలనే యత్నం ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు. బాధ్యతాయుతంగా వ్యవ హరించాల్సిన స్థానంలో ఉండి ఈ విధంగా ప్రవర్తించడం అనుచితమని పలువురు అంటున్నారు. హితవులు వినకపోతే పరిణామాలు ఘోరమే పౌర సమాజంలో ఉన్నవారు మాటల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రత్యేకించి మీడియా వ్యక్తులైతే మరింత బాధ్యతగా వ్యవహరించాలి. అయితే కృష్ణంరాజు మాటలు, పనులు చూస్తే అతను ప్రజాభిప్రాయాన్ని రెచ్చగొట్టడానికే పనిచేస్తున్నట్టే ఉంది.

## ఎపి కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు




ప్రస్తుత రాజకీయ పరిణామాల మధ్య కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు ఓ కీలక మలుపు తిరిగాయి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లక్ష్యంగా కడపలో నిర్వహించిన ఓ సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఏఐసీసీ సభ్యురాలు సుంకర పద్మశ్రీ ఏర్పాటు చేసిన ఈ భేటీని షర్మిల వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కడపలోని ఐఎంఏ హాలు లో నిన్న జరిగిందీ ఘటన. పూర్తి వివరాలు సుంకర పద్మశ్రీ ఆదివారం రెండు రోజుల పర్యటన నిమిత్తం కడపకు చేరుకున్నారు. పర్యటనలో భాగంగా నిన్న ఆమె ఐఎంఏ హాలులో కొందరు కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మాజీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, నజీర్ అహమ్మద్ (ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు), ఎస్ఏ సత్తార్‌తో పాటు మరికొందరు అసమ్మతి నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం ఉద్దేశం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పనితీరుపైచర్చించడమేనని సమాచారం. అయితే, ఈ సమావేశం గురించి తెలుసుకున్న షర్మిల మద్దతుదారులు డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి నాయకత్వంలో అక్కడికి చేరుకున్నారు. నినాదాలు నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఇర్ఫాన్‌బాషా, అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, మైనుద్దీన్ తదితరులు సుంకర పద్మశ్రీ సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైఎస్ షర్మిలారెడ్డి జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా పద్మశ్రీ వర్గం రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేయడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తోపులాటకు దారితీసింది. ఒకానొక దశలో నేతలు చొక్కాలు పట్టుకుని ఘర్షణకు దిగేంత వరకు వెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పూర్వ వైభవం సమావేశం అనంతరం సుంకర పద్మశ్రీ మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించారని తీవ్ర ఆరోపణలు చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి షర్మిల కేవలం జగన్‌మోహన్ రెడ్డి ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. షర్మిల పనితీరు సరిగా లేదని, ఈ విషయాన్ని తాను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని పద్మశ్రీ స్పష్టం చేశారు.

## గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దశాబ్దకాలం తర్వాత, చలనచిత్ర రంగానికి పునరుత్సాహం కలిగించే ఉద్దేశంతో"గద్దర్ అవార్డులు పేరిట ప్రతిష్ఠాత్మక అవార్డులను ప్రకటించింది. ప్రజాకవిగా, సామాజిక ఉద్యమ నేతగా గద్దర్ గారి సేవలను గౌరవించేందుకు ఆయన పేరుతో ఈ అవార్డులను ప్రారంభించినట్టు తెలుస్తోంది. గతంలో నంది అవార్డులు కొనసాగిన విధానాన్ని కొనసాగిస్తూ, వాటికి తెలంగాణ గుర్తింపు కలిపి ఈ అవార్డులు రూపొందించారు. జూన్ 14: అవార్డు ప్రధానోత్సవం హైటెక్స్ వేదికగా 2025 జూన్ 14న, హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా గద్దర్ అవార్డుల ప్రధానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. పాల్గొననున్న ప్రముఖులు 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. గద్దర్ జ్ఞాపిక: చలనచిత్ర కళకు సమర్పణగా రూపకల్పన ఈ అవార్డుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన గద్దర్ జ్ఞాపికను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. ఇందులో చలనచిత్ర స్ఫూర్తిని ప్రతిబింబించేలా డిజైన్ చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా చేపట్టాయి.

## బడి గంటలకు వేళాయె హ్యాపీగా బడికి వెళదామా



తెలంగాణ పాఠశాలలకు 202526 అకడమిక్ క్యాలెండర్ విడుదల: కీలక మార్పులు, సూచనలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు సంబంధించి 2025 26 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ విడుదలైంది. వేసవి సెలవులు ముగియనున్న నేపథ్యంలో, విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి సోమవారం ఈ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ తాజా అప్‌డేట్ ప్రకారం, జూన్ 12 నుంచి పాఠశాలలు తిరిగి తెరచుకోనున్నాయి. ఈ విద్యా సంవత్సరం మొత్తంలో విద్యార్థులకు 230 పనిదినాలను ఖరారు చేశారు. ఇది విద్యార్థులు పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలను అభ్యసించడానికి, ఇతర పాఠ్యేతర కార్యకలాపాల్లో పాల్గొనడానికి తగిన సమయాన్ని అందిస్తుంది. ఈ క్యాలెండర్‌లో బోధన సమయాలతో పాటు, సెలవులు, పరీక్షల తేదీలు, ఇతర ముఖ్యమైన కార్యకలాపాలను స్పష్టంగా పొందుపరిచారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా ఈ అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ క్యాలెండర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, అందుకు అనుగుణంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది. పాఠశాల సమయాలు, హాజరు, సిలబస్ పూర్తిపై ఆదేశాలు తాజాగా విడుదలైన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం, ప్రాథమిక పాఠశాలలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడుస్తాయి. ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు కొనసాగనున్నాయి. విద్యార్థుల హాజరు శాతంపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఇది విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి, విద్యను అభ్యసించేలా ప్రోత్సహిస్తుంది. సిలబస్ పూర్తి చేసే విషయంలోనూ స్పష్టమైన గడువులను నిర్దేశించారు. పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10 లోగా సిలబస్‌ను పూర్తి చేయాలని విద్యాశాఖ పేర్కొంది. అదేవిధంగా, 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28 లోగా పూర్తి చేయాలని తెలిపింది. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడం ద్వారా విద్యార్థులకు పునశ్చరణకు తగిన సమయం లభిస్తుందని, తద్వారా వారు పరీక్షలలో మెరుగైన ఫలితాలను సాధించగలరని విద్యాశాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. యోగా, ధ్యానం, పబ్లిక్ పరీక్షలు, పఠనం: అదనపు సూచనలు విద్యార్థుల సమగ్ర వికాసం కోసం విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్‌లో కొన్ని అదనపు సూచనలను కూడా పొందుపరిచింది. పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని విద్యాశాఖ సూచించింది. ఇది విద్యార్థులలో మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంపొందించడానికి సహాయపడుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను 2026 మార్చిలో నిర్వహిస్తామని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ తేదీ విద్యార్థులు, ఉపాధ్యాయులు >> 2

## టీజీ లో కొత్త మెనూ ఫుడ్.. ఇక పై మాంసంతో పాటు గుడ్లు



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు తిరిగి ప్రారంభమవుతున్న తరుణంలో, విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఫుడ్ మెనూను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 12వ తేదీ నుంచి కొత్త ఫుడ్ మెనూ అమలులోకి రానుంది. కేజీబీవీ బాలికలు ఈ విద్యా సంవత్సరంలో సరికొత్త వంటకాలను రుచి చూడనున్నారు. గురుకుల విద్యాలయాల తరహాలో కేజీబీవీల్లోనూ మెనూ ఉండాలని ప్రభుత్వం సంకల్పించడంతో ఆ మేరకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యాశాఖ అధికారులు కొత్త ఆహార పట్టికలో కీలక మార్పులు చేసింది. దాని ప్రకారం నెలకు రెండుసార్లు మాంసాహారం వడ్డిస్తారు. వారంలో ఐదుసార్లు గుడ్లు అందిస్తారు. >> 2

# టీజీ లో కొత్త మెనూ ఫుడ్.. ఇక పై మాంసంతో పాటు గుడ్లు

>> ప్రతిరోజు ఆహారంలో నెయ్యి చేరుస్తారు. ఈ మార్పులు బాలికల ఆరోగ్యానికి, పోషక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కొత్త వంటకాల తయారీపై వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. ఒక్కో విద్యార్థినికి గతంలో నెలకు రూ.1225 ఉన్న మెస్ ఛార్జీలను ప్రభుత్వం తాజాగా రూ.1740కి పెంచింది. దీనివల్ల ఒక్కో విద్యార్థినికి అదనంగా రూ.515 ఖర్చు చేయనున్నారు.ఈ పెంపు నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతుందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12వ తేదీన విద్యాలయాలు పునఃప్రారంభం కానున్నాయి. ఆ రోజు నుంచి రాష్ట్రంలోని అన్ని కేజీబీవీల్లోని బాలికలకు ఈ మెనూ ద్వారా ప్రయోజనం అందనుంది. కొత్త మెనూను విద్యాలయాల్లో ప్రదర్శించడమే కాకుండా బాలికల తల్లిదండ్రులకు కూడా ఆహార పట్టికపై అవగాహన కల్పించనున్నారు.కొత్త మెనూ ఇదే ఉదయం: జీరా రైస్, టమాట కిచిడి, సాంబారు, రాగి జావ, ఉప్మా, పూరి, పులిహోర, బోండా, వడ, చపాతి, బూస్టు, అరటి పండు,మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్, నెయ్యి,సాయంత్రం: ఉడకబెట్టిన శనగలు, బెల్లంపల్లీలు, అల్లం ఛాయ్, మిల్లెట్ బిస్కెట్లు, పకోడి, ఎగ్ బజ్జీ,రాత్రి: వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు.ఇది కేవలం ఆహార మెనూ మార్పే కాకుండా విద్యార్థినుల సంపూర్ణాభివృద్ధికి తీసుకున్న మంచి ముందడుగు కూడా. బాలికలు ఆరోగ్యంగా, శక్తివంతంగా పెరగాలంటే శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన ఆహారం ఎంతో అవసరం. ఈ మార్పుతో వారు కేవలం విద్యలోనే కాకుండా ఇతర కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనగలరు.

# బడి గంటలకు వేళాయె హ్యాపీగా బడికి వెళదామా

>> అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు వేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా అకాడమిక్ క్యాలెండర్‌లో షెడ్యూల్‌ను రూపొందిం చింది. ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలి. ప్రతి నెలా మూడో శనివారం బ్యాగ్‌లెస్‌డేని అమలు చేయాలి. రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలి. 2025 26 విద్యా సంవత్సర సెలవులు 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు కేటాయించిన సెలవుల వివరాలు కూడా అకడమిక్ క్యాలెండర్ లో పొందుపరిచారు. దసరా 2025 సెలవులు: సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు మొత్తం 13 రోజులు క్రిస్మస్ 2025 సెలవులు: డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 27 వరకు మొత్తం 5 రోజులు సంక్రాంతి 2026 సెలవులు: జనవరి 11, 2026 నుంచి జనవరి 15,మార్చి 24 నుంచి జూన్ 11 వరకు.ఈ సెలవుల వివరాలు విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుగానే తమ ప్రణాళి కలను సిద్ధం చేసుకోవడానికి సహాయపడతాయి. విద్యాశాఖ విడుదల చేసిన ఈ అకడమిక్ క్యాలెండర్ విద్యార్థుల విద్యాభ్యాసానికి,ఉపాధ్యాయులబోధనకు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

## 96మంది నేతలకు కీలక పదవులను కేటాయించిన.. కాంగ్రెస్

>> ముఖ్యమంత్రి దగ్గర హోం, ఎడ్యుకేషన్, మున్సిపల్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, లా, లేబర్, స్పోర్ట్స్, యువజన శాఖలు ఉన్నాయి. వీటిలో కొత్త వారికి పలు శాఖలు అప్పగించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. అదే ఫైనల్ అయితే డిప్యూటీ సీఎం మొదలు కీలక మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఉండవచ్చని చెబుతున్నారు. నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్‌కు లేబర్, మైనింగ్, స్పోర్ట్స్ శాఖలు ఇవ్వనున్నట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే వాకిటి శ్రీహరికి లా, యూత్, పశుసంవర్ధక శాఖలు లేదా మత్స్యశాఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అప్పగిస్తారని పార్టీలో జోరుగా ప్రచారం సాగుతోంది. వీటితో పాటు మంత్రి పదవి ఆశించి భంగపడిన వారి వివరాలతో పాటు వారిని శాంతింప జేసే అంశాలపై కూడా కేసీతో సీఎం మాట్లాడినట్లు తెలిసింది. అలాగే రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్‌తో పాటు, కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టాలని సీఎంకు సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌లో అంతర్గత లొల్లి, బీజేపీ బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలను ఎండగడుతూ ప్రస్తుతం పార్టీని మరింత బలోపేతం అధిష్ఠానం నిర్దేశించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## అక్రమ కేసులకు భయపడేది లేదు - హరీశ్ రావు



సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పై ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ తీర్పుతో తనపై పెట్టిన ఆరోపణలకు న్యాయబద్ధంగా సమాధానం లభించిందన్నారు. తనకు ప్రజల మద్దతు ఉందని, న్యాయ వ్యవస్థపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. న్యాయపరంగా న్యాయం జరిగిందన్న భావనతో ప్రజా సేవలో మరింత చురుకుగా వ్యవహరిస్తానని హరీశ్ రావు పేర్కొన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదు అక్రమంగా దాఖలు చేసే కేసులకు తాను ఎప్పటికీ భయపడనని హరీశ్ రావు స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమపై రాజకీయ కక్షతో కుట్రలు పన్నుతున్నా, అవన్నీ విజయవంతం కావడం లేదన్నారు. ప్రజలు నైతికంగా తమతో ఉన్నారని, అబద్ధపు ప్రచారాల ద్వారా తమను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఫలించవని విమర్శించారు. ఎన్నికల సమయంలో చేసిన ఆరోపణలు ఇప్పుడు కోర్టులో తిరస్కరణకు గురవ్వడం కాంగ్రెస్ పార్టీ చేతలపై నిజమైన పటాకతాన్ని చూపుతోందన్నారు. ప్రజల హితమే మా ధ్యేయం హరీశ్ రావు మాట్లాడుతూ, రాజకీయాల్లో కక్ష సాధింపులకు బదులు ప్రజల హితాన్ని ముందుపెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. రాష్ట్రానికి మంచి చేయాలంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టిపెట్టాలని, ప్రజలకు విధానాలు తీసుకురావాలని హితవు పలికారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం రాజకీయ నేతల బాధ్యత అన్నారు. తాను ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఢిల్లీలో అపార్టుమెంటులో అగ్నిప్రమాదం ఒక్కటే ఇంట్లో 3 మృతి



బాల్కనీ నుంచి దూకిన తండ్రి, ఆయన ఇద్దరు పదేళ్ల పిల్లలు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఢిల్లీలోని షాపత్ సొసైటీలో జరిగింది. అగ్నిప్రమాదాలు తరచుగా జరుగుతున్నప్పటికీ, ప్రాణాలు కాపాడుకునేందుకు ఇంతటి తీవ్ర నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం అందరినీ కలచివేసింది. నీల నివారణ, సురక్షితమైన నిష్క్రమణ మార్గాలపై అవగాహన ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, భద్రతా ప్రోటోకాల్స్ ఎంత సమర్థవంతంగా ఉండాలనే విషయాన్ని ఇది నొక్కి చెబుతుంది. ప్రమాద తీవ్రత, కుటుంబానికి కలిగిన నష్టం సమాజంలో భద్రతా ప్రమాణాలపై లోతైన చర్చకు దారితీసింది.

తండ్రి, ఇద్దరు పిల్లలు దుర్మరణ దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం (జూన్ 10, 2025) ఘోర స్నీు చోటుచేసుకుంది. ద్వారక ప్రాంతంలోని ఒక నివాస భవనంలో చెలరేగిన మంటలు ఒక కుటుంబాన్ని చిదిమేశాయి, స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు

# ప్రారంభమైన ఏరువాక..
# రైతన్నలు బిజీబిజీ



తెలంగాణలో మృగశిర కార్తె ప్రారంభం, వాతావరణ మార్పులతో రైతుల తాకిడి పొలాలవైపు మళ్లింది. గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండడం తో భూమిలో తేమ ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైతన్నలు తెల్లవారుజాము నుంచే ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లతో వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా మారిపోయారు. మెట్ట భూములను దుక్కులు దున్ని విత్తనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరి, కొన్ని చోట్ల కంది, పెసర, జొన్న విత్తనాలు వేసే పనులు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ మార్కెట్లకు రైతుల రద్దీ ఏరువాక ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్లు, విత్తనాల దుకాణాలు రైతుల రాకతో కళకళలాడుతున్నాయి. పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, దుర్వినియోగ నివారణ మందుల కోసం రైతులు పెద్ద సంఖ్యలో మార్కెట్లను సందర్శిస్తున్నారు. దీంతో వ్యవసాయ ఉత్పత్తి సరఫరా కేంద్రాలు, సీడ్స్ షాపులు రద్దీగా మారాయి. కొన్ని చోట్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో కూడా అవసరమైన సామాగ్రిని రైతులకు అందిస్తోంది. నకిలీ విత్తనాలపై ప్రభుత్వ హెచ్చరికలు ఏరువాక సమయంలో నకిలీ విత్తనాల మోసం జరగకుండా చూడటానికి ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. రైతులకు నకిలీ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి నేరుగా రైతులతో మాట్లాడుతున్నారు. అసలు విత్తనాల మార్కింగ్, ధ్రువీకరణ పద్ధతులపై స్పష్టత ఇస్తున్నారు. రైతులు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రభుత్వం సూచిస్తోంది.

## బాలకృష్ణకు సీఎం చంద్రబాబు బర్త్‌డే గ్రీటింగ్స్

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరినేడు (జూన్ 10) తన 64వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో హ్యాపీ బర్త్‌డే బాలయ్య",లెజెండ్ బాలకృష్ణ" వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.బాలకృష్ణకు వ్యక్తిగతంగా, ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా ఉంది. ఆయన నివాసం వద్ద అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా బాలయ్యకు బర్త్‌డే విషెస్ తెలిపారు. నిండు నూరేళ్లు ఆరోగ్య ఆనందాలతో వర్ధిల్లాలి అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇది కేవలం రాజకీయ నేతగా కాకుండా, కుటుంబ సభ్యుడిగా కూడా వారి మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. బర్త్‌డే వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ,చంద్రబాబు నాయుడు ఆశీస్సులు: నిండు నూరేళ్ల ఆరోగ్య ఆనందాలతో" ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చేసిన ఫేస్‌బుక్ పోస్టు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. "తెలుగు సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు. వెండి తెర కథానాయకునిగా కోట్లాది అభిమానులను పొందిన మీరు.. నిండు నూరేళ్లు ఆరోగ్య ఆనందాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను" అని చంద్రబాబు తన పోస్టులో రాసుకొచ్చారు. ఈ శుభాకాంక్షలలో బాలకృష్ణ సినీ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం, అలాగే సామాజిక సేవకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు.బాలకృష్ణ సినీ రంగంలో సాధించిన విజయాలను, రాజకీయాల్లో ఆయన పోషిస్తున్న పాత్రను, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఆయన అందిస్తున్న సేవలను చంద్రబాబు అభినందించారు. ఈ పోస్టు బాలకృష్ణ బహుముఖ వ్యక్తిత్వాన్ని, ఆయన సమాజానికి సేవలను హైలైట్ చేస్తుంది.



# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

>> వీటి ప్రభావంతో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా మంగళవారం నాడు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈదురు గాలులు మరియు మెరుపులతో కూడిన వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బయట ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ వాతా వరణ పరిస్థితులు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అవకాశం కూడా ఉంది. ఉష్ణోగ్రతల విష యానికొస్తే, మంగళవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లలో 40.5 డిగ్రీలు, కనిష్టంగా మెదక్‌లో 27.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇది రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటాయని సూచిస్తుంది, అయితే కొన్నిచోట్ల వర్షాలు తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తాయి. ప్రజలు ఈ వాతావరణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా చూసుకోవాలి.

## రానున్న మూడు రోజులు తీవ్ర వేడి గాలులు.. ఢిల్లీకి రెడ్ అలర్ట్

దేశ రాజధాని ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మూడు రోజులు రాజధానిలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. దీని ప్రకారం, రానున్న మూడు రోజులు ఢిల్లీ నగరంలో అధిక ఉష్ణోగ్రతలు కొనసాగనున్నాయి. దీనిని పరిగణలోకి తీసుకుంటే, ప్రజలు తీవ్ర ఎండలకు గురయ్యే అవకాశం ఉంది. గురువారం వరకూ వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. వాతావరణం చల్లబడుతుందని తెలిపింది. వారాంతంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.45 డిగ్రీల సెల్సియస్ కాగా, సోమవారం ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.

# విజయ్ మాల్యా పాడ్‌కాస్ట్ యూట్యూబ్‌లో వైరల్

ప్రముఖ వ్యాపారవేత్త మరియు భారతదేశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్ మాల్యా ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఇంటర్వ్యూ నాలుగు గంటల 15 నిమిషాల పాటు సాగి, విడుదలైన నాలుగు రోజుల్లోనే 2 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. దీనిపై మాల్యా స్పందిస్తూ, నా మాటలు వింటున్నందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలి" అని మాల్యా "ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు.ఐపీఎల్, ఖిదితీ, వ్యాపార ఇమేజ్ ఈ ఇంటర్వ్యూలో మాల్యా తన జీవితంలోని ఎన్నో అంశాలపై తెరమీద మాట్లాడారు. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివసిస్తున్న మాల్యా, 2025 ఐపీఎల్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ యజమాని. రూ. 9,000 కోట్లకు పైగా బ్యాంకు రుణాల ఎగవేత ఆరోపణలతో 2016లో ఆయన భారత్ విడిచి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఆరోపణలన్నింటినీ మాల్యా ఖండించారు. చట్టపరంగా న్యాయం కోసం పోరాటం విజయ్ మాల్యా తన భవిష్యత్ ఆశలను కూడా షేర్ చేశారు. న్యాయ వ్యవస్థపై నాకు విశ్వాసం ఉంది. తాను చెల్లించాల్సిన రూ. 6,200 కోట్ల అప్పు ఇప్పటికే రికవరీ అయిందని ఫిబ్రవరిలో కర్ణాటక హైకోర్టుకు సమర్పించిన నివేదికలో మాల్యా పేర్కొన్నారు. తన నుండి, యునైటెడ్ బ్రూవరీస్ నుండి, ఇతర సర్టిఫికేట్ రుణగ్రహీతల నుండి రికవరీ అయిన మొత్తాలపై వివరణాత్మక ఖాతా స్టేట్‌మెంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



## 11 ఏళ్లలో ఒక్క అవినీతి మరక లేదు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజయవాడలో మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. "ఒక్క రూపాయి అవినీతి కూడా జరగలేదు. పారదర్శక పాలనకు మోదీ ప్రభుత్వం ఉదాహరణ అని ఆయన స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే మా లక్ష్యం కిషన్ రెడ్డి ప్రకారం, ఎన్డీఏ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. దేశంలో ఉన్న పేదరికం శాతం 29 నుంచి 11.28 కి తగ్గించగలగడం మోదీ పాలన విజయాన్ని సూచిస్తుందని వెల్లడించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని, విద్య, ఆరోగ్య రంగాల్లో పేదలకు లబ్ధి కలుగుతోందని చెప్పారు. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు అమలుచేస్తూ పేదల నెమ్మదిగా అభివృద్ధి దిశగా పయనిస్తున్నారని అన్నారు. భారతం నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది ఆర్థికంగా భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ముందుండటం గర్వకారణమన్నారు. పారిశ్రామిక రంగం, ఐటీ, వ్యవసాయ రంగాలలో సంస్కరణల ఫలితంగా దేశం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. అభివృద్ధి దిశగా ఎలాంటి అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా కేంద్రం కృషి చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆయన ఓ లెజెండ్ అంటూ బాలకృష్ణని అభినందించిన లోకేష్



నందమూరి బాలకృష్ణ, అభిమానులందరూ ప్రేమగా పిలుచుకునే బాలయ్య బాబు నేడు తన జన్మదినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు బాలయ్య అభిమానులకు ఒక పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికలు ఆయనకు శుభాకాంక్షలతో నిండిపోయాయి. అభిమానులు కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాలు నిర్వహించి, సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మంత్రి తన మామగారైన బాలకృష్ణకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేశ్ చేసిన ఈ స్పెషల్ పోస్ట్ అభిమానులను మరింత ఆకట్టుకుంది. కుటుంబ సంబంధాలను, రాజకీయ అనుబంధాలను స్పష్టం చేస్తూ లోకేశ్ చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తన మామగారైన నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ "ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా ఒక ప్రత్యేకమైన పోస్టును షేర్ చేశారు. ఈ పోస్టులో బాలకృష్ణ సినీ, రాజకీయ జీవితాలను ప్రస్తావిస్తూ ఆయన్ను ప్రశంసించారు. లోకేశ్ ట్వీట్ చేస్తూ, సిల్వర్ స్క్రీన్ పై ఆయన లెజెండ్.. పొలిటికల్ స్క్రీన్ పై ఆయన అన్ స్టాపబుల్.. ప్రజల గుండెల్లో ఆయన బాలయ్య.. నా ముద్దుల మావయ్య పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. ఈ ట్వీట్‌లో బాలకృష్ణ సినీ ప్రస్థానాన్ని "లెజెండ్"గా, రాజకీయ ప్రస్థానాన్ని "అన్ స్టాపబుల్"గా అభివర్ణించడం ఆయనపై లోకేశ్కున్న గౌరవాన్ని, అభిమానాన్ని తెలియజేస్తుంది. ప్రజల గుండెల్లో బాలయ్యకు ఉన్న స్థానాన్ని కూడా లోకేశ్ ఈ ట్వీట్ ద్వారా గుర్తించారు. లోకేశ్ చేసిన ఈ ట్వీట్ తెలుగుదేశం పార్టీ వర్గాల్లో, నందమూరి అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది బాలకృష్ణ సినీ, రాజకీయ రంగాలలో సాధించిన విజయాలను, ఆయనకు ప్రజల్లో ఉన్న విశేష ఆదరణను మరోసారి గుర్తు చేసింది. ఈ పోస్ట్ ద్వారా లోకేశ్ తన కుటుంబ బంధాలను, రాజకీయ మర్యాదలను చక్కగా ప్రదర్శించారు.

## ముడా కేసులో
# రూ.100కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ !



మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92 ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ.400కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.బడా వ్యక్తులకు బినామీలుస్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకార సంఘాల పేరుతో నమోదయ్యాయని.. ముడా అధికారులతో సహా పలువురు బడా వ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇప్పటివరకు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారంగా రూ.400కోట్లుగా ఉంటుందని పేర్కొంది.ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సైతం కేంద్ర దర్యాప్తు సంస్థ సేకరించినట్లుగా సమాచారం. నిబంధనలకు విరుద్ధం విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది. ఆ భూమికి పరిహారం ఇవ్వాలని పార్వతి డిమాండ్ చేయడంతో ముడా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయానగర్‌లో 14 ప్లాట్లను కేటాయించింది. ఈ ప్లాట్ల ధర.. ఆమె ఇచ్చిన భూమి ధర కంటే ఎంతో విలువైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు కేటాయించారని మండిపడుతున్నాయి. ఈ భూ కుంభకోణం విలువ రూ.3వేలకోట్ల నుంచి రూ.4వేల కోట్ల వరకు ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## దేశంలో మరింత తగ్గనున్న పేదరికం : ఎస్‌బిఐ



భారతదేశంలో పేదరికం స్థాయిలు ఏటేటా గణనీయంగా తగ్గుతున్నాయి. తాజాగా బ్యాంకు విడుదల చేసిన నివేదికలో 2023లో భారతదేశ పేదరిక రేటు 5.3 శాతంగా ఉందని వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తాజా ఎస్‌బీఐ అధ్యయనం ప్రకారం 2024 నాటికి ఇది మరింత తగ్గి 4.6శాతానికి చేరుతుందని అంచనా వేయబడింది. ఇది పేదరిక నిర్మూలనలో భారత్ వేసినదశలతరహాలోనేగొప్పపురోగతిగా పరిగణించ "బడుతోంది. పేదరిక నిర్మూలనలో గణనీయ పురోగతి ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో నూతన సంక్షేమ పథకాలు, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేరుగా డబ్బులు జమ చేసే పథకాలు, బీమా, ఆరోగ్య భద్రత వంటి కార్యక్రమాలు పేదరికాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎస్‌బీఐ విశ్లేషించింది.

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర: చారిత్రాత్మక క్షణం రేపే!



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రేపు జరగనున్న యాక్సియమ్ 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి ప్రయాణించనున్నారు. ఇది భారత అంతరిక్ష చరిత్రలో విశేష స్థానం దక్కించుకునే ఘట్టం. భారత అంతరిక్ష చరిత్రలో మరో సువర్ణాధ్యాయం లిఖించబడనుంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా చారిత్రాత్మక యాక్సియమ్4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) ప్రయాణానికి సిద్ధమయ్యారు. ఈ ప్రయోగానికి భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసింది. వాస్తవానికి ఈ వారం ప్రారంభంలో జరగాల్సిన ఈ ప్రయోగం, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రేపటికి వాయిదా పడింది. రేపు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు (అమెరికా కాలమానం ఉదయం 8:00) యాత్ర ప్రారంభం అవుతుంది. అత్యధిక పరిశోధనలు ఉన్న మిషన్‌యాక్సియమ్4 మిషన్‌లో శుభాంశు శుక్లా లా పైలట్‌గా వ్యవహరించనున్నారు. 1984లో రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్ష యాత్ర తర్వాత అంతరిక్షంలోకి వెళ్తున్న రెండవ భారతీయుడిగా శుక్లా లా నిలవనున్నారు. అంతేకాకుండా 25 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టనున్న తొలి భారతీయుడిగా కూడా ఆయన రికార్డు సృష్టించనున్నారు. ఈ మిషన్‌కు అమెరికాకు చెందిన అనుభవజ్ఞురాలైన వ్యోమగామి పెగ్గీ విట్సన్ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఇది ఆమెకు ఐదో ఐఎస్ఎస్ యాత్ర కావడం విశేషం. వీరితో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కివిస్నీవ్‌స్కీ, హంగేరికి చెందిన టిబోర్ కాపు మిషన్ స్పెషలిస్టులుగా తొలిసారి అంతరిక్షంలోకి పయనిస్తున్నారు. భారతదేశం (1984), పోలాండ్ (1978), హంగేరీ (1980) దేశాలు గతంలో ఒక్కొక్క వ్యోమగామిని మాత్రమే అంతరిక్షంలోకి పంపాయి. ఇప్పుడు ఈ మూడు దేశాలు మళ్లీ మానవసహిత అంతరిక్ష యాత్రలు చేపడుతుండటంతో ఈ మిషన్‌కు రియలైజ్ ది రిటర్న్" (తిరిగి సాధించు) అనే నినాదాన్ని ఇచ్చారు. శుభాంశు శుక్లా ప్రస్థానం శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రస్థానం 2019లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నుంచి వచ్చిన పిలుపుతో మొదలైంది. ఆ తర్వాత ఆయన మాస్కోలోని స్టార్ సిటీలో ఉన్న యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో కఠినమైన శిక్షణ పొందారు. 2025లో ప్రయోగించతలపెట్టిన భారతదేశపు తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్" కోసం శిక్షణ పొందుతున్న వ్యోమగాములలో శుక్లా లా ఒకరని భారత ప్రధాని నరేంద్ర మోదీ 2024 ఫిబ్రవరిలో ప్రకటించారు. యాక్సియమ్4 బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సుమారు 14 రోజుల పాటు ఉంటుంది. ఈ సమయంలో వారు 31 దేశాలకు చెందిన దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలను నిర్వహించనున్నారు. ఇప్పటివరకు జరిగిన యాక్సియమ్ మిషన్లలో ఇదే అత్యంత ఎక్కువ పరిశోధనలు చేసే మిషన్ కానుంది. ఈ అధ్యయనాలు మానవ ఆరోగ్యం, అంతరిక్ష వాణిజ్యీకరణ, ఇతర కీలక రంగాలకు తోడ్పడతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. మిషన్‌కు ముందు సిద్ధతలు యాక్సియమ్4 బృందం రాక కోసం ఐఎస్ఎస్‌లోని ఎక్స్‌పెడిషన్ 73 సిబ్బంది ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేషన్ వ్యవస్థలను సిద్ధం చేయడం, టాబ్లెట్ కంప్యూటర్లను యాక్టివేట్ చేయడం, సందర్శక సిబ్బంది కోసం స్లీప్ స్టేషన్లను ఏర్పాటు చేయడం వంటి పనులను పూర్తి చేస్తున్నారు. ప్రయోగం విజయవంతమైతే, జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం (డాకింగ్) అవుతుందని అంచనా. ఈ ప్రక్రియను



నాసా ఫ్లైట్ ఇంజనీర్లు ఆన్ మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్ పర్యవేక్షిస్తారు. నాసా, స్పేస్‌ఎక్స్ లైవ్ స్ట్రీమింగ్ లింకులు ద్వారా ప్రత్యక్ష ప్రసారం. ఇస్రో మరియు డిడీ నేషనల్ ఛానెల్లలో ప్రత్యేక కార్యక్రమాలు.

# రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి





రష్యా, ఉక్రెయిన్ మధ్య డ్రోన్ దాడుల పరంపర కొనసాగుతున్నది. తమ వాయుసేన స్థావరాలను ఊహించని విధంగా దెబ్బకొట్టిన ఉక్రెయిన్‌పై.. రష్యా 479 డ్రోన్లతో ప్రతీకార దాడులకు పాల్పడింది. దీంతో కీవ్ కూడా మాస్కోపై ఎదురుదాడులకు దిగింది. ఈ నేపథ్యంలో మాస్కోలో విమాన సర్వీసులు నిలిచిపోయాయి. మాస్కోకు సేవలందిస్తున్న నాలుగు ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా తెలిపింది. రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేస్తున్నదని రక్షణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. సోమవారం అర్ధరాత్రి కేవలం రెండు గంటల్లోనే రష్యా గగణతలంలో 76 ఉక్రేనియన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. 479 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ భీకరమైన దాడులు, రష్యా వాయుసేన స్థావరాలను ఊహించని విధంగా ఉక్రెయిన్ దెబ్బకొట్టిన విషయం తెలిసిందే. దీంతో రష్యా ప్రతీకార దాడుల్ని మరింత ఉధృతం చేసింది. ఈ యుద్ధంలో మునుపెన్నడూ లేనంతగా 479 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ భీకరమైన దాడులకు దిగింది. ఉక్రెయిన్ మధ్య, పశ్చిమ ప్రాంతాలను టార్గెట్ చేస్తూ రష్యా మిలిటరీ పెద్ద సంఖ్యలో డ్రోన్ దాడులు, 20 క్షిపణి దాడులు చేపట్టినట్టు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ ప్రకటించింది. ఇందులో ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ 277 డ్రోన్లను, 19 మిస్సైల్స్‌ను అడ్డుకుందని తెలిపింది. ఉక్రెయిన్ ఆకస్మిక దాడి - రష్యా వాయుసేన స్థావరాలు లక్ష్యం ఉక్రెయిన్, రష్యా వాయుసేన స్థావరాలపై ఊహించని విధంగా డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడుల వల్ల రష్యా మిలిటరీకు భారీ నష్టం జరిగినట్లు సమాచారం. రష్యా ఈ దాడులను తీవ్రంగా పరిగణించి వెంటనే ప్రతీకార దాడులకు దిగింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో, మాస్కో నగరంలోని నాలుగు ప్రధాన విమానాశ్రయాల్లో విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ నిర్ణయం భద్రతా చర్యల్లో భాగంగా తీసుకున్నట్లు రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా ప్రకటించింది. ఉక్రెయిన్ ఆకస్మిక దాడులకు ప్రతిగా, రష్యా సైన్యం 479 డ్రోన్లతో ఎదురుదాడికి దిగింది. ఇదివరకు ఈ స్థాయిలో డ్రోన్లతో దాడులు జరగలేదు. ఇది రష్యా ప్రతీకార చర్యల్లో మైలురాయిగా నిలిచింది.

# హనీమూన్ హత్య.. సోనమ్‌ను బీహార్ తీసుకొచ్చిన పోలీసులు



**హనీమూన్ హత్య కేసు:** ని మేఘాలయకు తరలించేందుకు ఏర్పాట్లుహనీమూన్ యాత్రలో తన భర్త రాజా రఘువంశీని హత్య చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ని మేఘాలయ పోలీసులు పాట్నాకు తీసుకొచ్చారు. ఈ కేసు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఒకవైపు భర్తను హత్య చేసినట్లు ఆరోపణలు, మరోవైపు అదృశ్యం కావడం, చివరకు పోలీసులకు లొంగిపోవడం వంటి పరిణామాలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చాయి. ప్రస్తుతం ఆమెను పాట్నాలోని ఫుల్వారీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉంచారు. మేఘాలయ పోలీసులు సోనమ్‌ను తరలించి, విచారించేందుకు ఐదు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ పొందారు. ఇది కేసు విచారణకు కీలకమైన సమయంగా మారింది. రాజా రఘువంశీ హత్యకు గల కారణాలు, దాని వెనుక ఉన్న కుట్ర కోణాలపై లోతైన దర్యాప్తు జరిపేందుకు ఈ రిమాండ్ పోలీసులకు తోడ్పడుతుంది. నేటి మధ్యాహ్నం 12:40 గంటలకు పాట్నా విమానాశ్రయం నుంచి సోనమ్‌ను గువాహటికి విమానంలో తరలించడానికి మేఘాలయ పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఉదయం 11 గంటల కల్లా పోలీసుల బృందం ఆమెను విమానాశ్రయానికి తీసుకెళ్లనుందని సమాచారం. గువాహటి నుంచి ఆమెను రోడ్డు మార్గంలో షిల్లాంగ్‌కు తరలిస్తారు. ఆమెను మేఘాలయకు తీసుకువెళ్ళిన తర్వాత కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. భద్రత నడుమ సోనమ్ ప్రయాణంగత రాత్రి ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన పోలీసు బృందం బక్సర్ మీదుగా సోనమ్‌తో పాట్నాకు చేరుకుంది. ఈ ప్రయాణం చాలా కట్టుదిట్టమైన భద్రత నడుమ జరిగింది. సోనమ్ పారిపోకుండా లేదా ఆమెపై ఎటువంటి దాడి జరగకుండా చూసేందుకు పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు, బీహార్ పోలీసులు, మేఘాలయకు చెందిన నలుగురు సిబ్బందితో కూడిన బృందం ఆమెకు రక్షణగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇది ఈ కేసులోని తీవ్రతను, పోలీసులు దీనికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఫుల్వారీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న తర్వాత, గువాహటి ప్రయాణానికి ముందు విశ్రాంతి తీసుకోవాలని ఆమెకు సూచించారు. నిరంతర ప్రయాణం, విచారణల నేపథ్యంలో ఆమెకు కాస్త విశ్రాంతి అవసరం అని పోలీసులు భావించారు. ఈ విశ్రాంతి తర్వాత ఆమెను మేఘాలయకు తరలించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆమెను విమానంలో గువాహటికి తీసుకెళ్ళిన తర్వాత, అక్కడి నుండి షిల్లాంగ్‌కు రోడ్డు మార్గంలో తరలిస్తారు. ఈ మొత్తం ప్రక్రియను పోలీసులు అత్యంత గోప్యంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. కేసు పూర్వపరాలు, మలుపులుమే 23న హనీమూన్‌కు వెళ్లిన రాజా, సోనమ్ దంపతులు అదృశ్యమయ్యారు. జూన్ 2న మేఘాలయలోని వైసాడాంగ్ పార్కింగ్ లాట్ సమీపంలోని లోయలో రాజా మృతదేహం లభ్యమైంది. అప్పటి నుంచి కనిపించకుండా పోయిన సోనమ్ 8న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో పోలీసులకు లొంగిపోయింది. తనకు మత్తుమందు ఇచ్చి ఘాజీపూర్‌కు తీసుకొచ్చారని సోనమ్ ఉత్తర ప్రదేశ్ పోలీసుల శాంతిభద్రతల అదనపు డైరెక్టర్ జనరల్ అమితాబ్ యశ్‌కు తెలిపినట్లు సమాచారం. రెండు వారాలుగా పలు రాష్ట్రాల పోలీసులను ఉత్కంఠకు గురిచేసిన ఈ కేసులో సోనమ్ లొంగిపోవడం కీలక మలుపుగా మారింది. వివాహేతర సంబంధమే హత్యకు కారణమా? వివాహేతర సంబంధం కారణంగానే ఈ హత్య జరిగిందని మేఘాలయ పోలీసులు భావిస్తున్నారు. తన ప్రియుడు రాజ్ కుష్వాహాతో కలిసి సోనమ్ తన భర్త హత్యకు కుట్ర పన్నిందని, ఒత్తిడి పెరగడంతో లొంగిపోయిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో సోనమ్‌తో పాటు ఆమె ప్రియుడు రాజ్ సింగ్ కుష్వాహా, ఇండోర్‌కు చెందిన విశాల్ సింగ్ చౌహాన్, లలిత్‌పూర్‌కు చెందిన ఆకాశ్ రాజ్‌పుత్, సాగర్ జిల్లా బినాకు చెందిన ఆనంద్‌లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంచలన హత్య కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఆందోళనకారులపై యూఎస్ మెరైన్స్‌మోహరింపు

ఇమ్మిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా నిరసనకారులు చేపట్టిన ఆందోళనలతో అమెరికాలోని లాస్ ఏంజెలెస్ రగిలిపోతోంది. శుక్రవారం లాస్ ఏంజెలెస్ లో ఫెడరల్ అధికారులు జరిపిన దాడులతో నగరమంతా అట్టుడికిన సంగతి తెలిసిందే. వరుసగా నాలుగోరోజైన సోమవారం కూడా లాస్ ఏంజెలెస్‌లో ఆందోళనలు కొనసాగాయి. వలసల పట్ల అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. దీంతో పరిస్థితిని అదుపు చేసేందుకు నేషనల్ గార్డ్స్‌కు సాయంగా పెంటగాన్ దాదాపు 700 మంది మెరైన్స్‌ను మోహరించింది. రంగంలోకి నేషనల్ గార్డ్స్ దళాలునిరసనకారులను అడ్డుకునేందుకు నేషనల్ గార్డ్స్ దళాలకు చెందిన 2 వేల మందిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం అయిన నేపథ్యంలో మరో 2 వేల మంది నేషనల్ గార్డ్స్ దళాలను అదనంగా మోహరించాలని ట్రంప్ ఆదేశించారు. ఈ అదనపు దళాలను అక్కడకు తరలించడానికి ఒకటి లేదా రెండు రోజులు పట్టవచ్చని ఓ అధికారి తెలిపారు. దీంతో వారం మధ్య నాటికి నేషనల్ గార్డ్ సభ్యుల సంఖ్య 4,000 కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. ట్రంప్ చర్యను ఖండించిన కాలిఫోర్నియా గవర్నర్ అయితే డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాన్ని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసన్ తీవ్రంగా ఖండించారు. నిరసనకారులను అదుపు చేసేందుకు అదనంగా 2000 మంది నేషనల్ గార్డ్స్‌ను మోహరించడం మా దళాలను అగౌరవపరచడమే అవుతుంది అని ఎక్స్‌వేదికగా అసహనం వ్యక్తం చేశారు. నేషనల్ గార్డ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా నేషనల్ గార్డ్స్‌ను మోహరించడం తమ రాష్ట్ర సార్వభౌమత్వాన్ని కాలరాయడమే అవుతుందని ఆక్షేపించారు. దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామని తెలిపారు. కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర గవర్నర్‌ను సంప్రదించకుండా నేషనల్ గార్డును ఆ రాష్ట్రంలో మోహరించడం చట్ట విరుద్ధం, అనైతికమని డెమోక్రాట్ పార్టీకి చెందిన గవిన్ విమర్శించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయకుండా అక్కడ నేషనల్ గార్డ్స్‌ను నేరుగా మోహరించడం గత కొన్ని దశాబ్దాల్లో ఇదే ప్రథమం కావడం గమనార్హం. ట్రంప్ తీసుకున్న ఇలాంటి దుందుడుకు చర్యలవల్లే ఆందోళనలు మరింత పెరుగుతున్నాయని న్యూసమ్‌తోపాటు, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ విమర్శించారు.

# స్పేస్ ఎక్స్ డ్రాగన్ ప్రయోగం వాయిదా

స్పేస్ ఎక్స్ డ్రాగన్ స్పేస్ షిప్ ప్రయోగం వాయిదా పడింది. రేపు (జూన్ 10) సాయంత్రం 5:30 గంటలకు జరగాల్సిన ఈ ప్రయోగాన్ని వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నిలిపివేశారు.




దీనిపై ఇస్రో అధికార ప్రతినిధులు అధికారికంగా వెల్లడించారు. తదుపరి ప్రయోగాన్ని ఎల్లుండి సాయంత్రం అదే సమయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 4 మిషన్ లో భారత్‌కు ప్రాతినిధ్యం ఈ ప్రయోగం 4మిషన్‌లో భాగంగా నిర్వహించనుంది. ఈ మిషన్‌లో భారత్‌తో పాటు పోలండ్, హంగేరీ దేశాల వ్యోమగాములు కూడా పాల్గొంటున్నారు. భారత్ తరఫున శుభాంశు శుక్లా అనే వ్యోమగామి అంతరిక్షానికి వెళ్లనున్నాడు. ఇది భారతీయ అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో మరో గౌరవకర ఘట్టంగా నిలవనుంది. వాతావరణం కీలక అంశం అంతరిక్ష ప్రయోగాల్లో వాతావరణ పరిస్థితులు కీలక పాత్ర పోషిస్తాయి. గాలి వేగం, వర్షపాతం, దిశలు మొదలైన అంశాలన్నీ శాస్త్రీయంగా పరిశీలించి, సురక్షిత ప్రయాణానికి అనుకూలంగా ఉండాల్సి ఉంటుంది. అందుకే వాతావరణం అనుకూలించని సందర్భంలో ప్రయోగాన్ని వాయిదా వేయడం సాధారణ చర్య. ఈ నేపథ్యంలో ప్రయోగాన్ని వాయిదా వేసిన స్పేస్ ఎక్స్ సంస్థ, ఇస్రో తీసుకున్న నిర్ణయం పూర్తిగా భద్రతపరమైనదిగా అధికారులు పేర్కొన్నారు.

# స్మగ్లింగ్ ఆరోపణలతో వుహాన్ ల్యాబ్ పీహెచ్‌డీ విద్యార్థిని అరెస్టు చేసిన అమెరికా

అమెరికా లో మరో చైనా పరిశోధకుడి ని అరెస్టు చేశారు. వుహాన్ ల్యాబ్‌లో పనిచేసే ఆ పరిశోధకురాలు.. బయోలాజికల్ మెటీరియల్స్‌ను స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిసింది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం ఇది రెండోది. పీహెచ్‌డీ విద్యార్థి చెంగ్‌జాన్ హన్‌ను డెట్రాయిట్‌లో ఎఫ్‌బీఐ అధికారులు పట్టుకున్నారు. నాలుగు రకాల జీవ పరికరాలను ఆమె పార్సిల్ చేసినట్లు తెలుస్తోంది. బయోలాజికల్ మెటీరియల్స్ తీసుకున్న ఆ వ్యక్తి అబద్ధాలు చెబుతున్నట్లు ఎఫ్‌బీఐ చీఫ్ కాశ్ పటేల్ తన పోస్టులో తెలిపారు. ఇటీవల చైనా పరిశోధకులపై స్మగ్లింగ్ కేసు బుక్ అయిన మూడో వ్యక్తి ఆమె. జూన్ 4వ తేదీన ఓ చైనీస్ జంటను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రమాదకర బయోలాజికల్ ప్యాథోజన్‌ను వాళ్లు స్మగ్లింగ్ చేశారు. ఆగ్రో టెర్రర్ వెపన్‌గా దాన్ని వాడే అవకాశాలు ఉన్నాయి. పోలీసులకు తప్పుడు స్టేట్మెంట్ వుహాన్ నుంచే కోవిడ్ వైరస్ వ్యాప్తి అయిన విషయం తెలిసిందే. అమెరికాలోని మిచిగన్ వర్సిటీలో పనిచేస్తున్న నలుగురికి చైనా పరిశోధకురాలు నాలుగు పార్సిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ఆ పార్సిల్స్ గురించి మొదట్లో పోలీసులకు తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చింది. కానీ ఎఫ్‌బీఐ, కస్టమ్స్ అధికారుల ముందు ఆమె తన నేరాన్ని ఒప్పుకున్నది. ఆ పార్సిల్స్‌లో నులి పురుగుల్లాంటి పురుగులు ఉన్నట్లు భావిస్తున్నారు. పోలీసులు ప్రశ్నించడానికి ఒక రోజు ముందు ఆమె తన ఎలక్ట్రానిక్ డివైస్ నుంచి డేటాను తొలగించినట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ పేర్కొన్నారు. జూన్ 4వ తేదీన ఇద్దరు చైనీయులు ఫుసేరియం గ్రామినేరియం ఫంగస్‌ను స్మగ్లింగ్ చేస్తూ దొరికారు. ఆ ఫంగస్‌ను పంటల నాశనం కోసం వాడే ఛాన్సు ఉన్నది. ఒకే వారంలో రెండు స్మగ్లింగ్ ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ఎఫ్‌బీఐ అనుమానాలు వ్యక్తం చేసింది. చైనా కమ్యూనిస్టు పార్టీ వైఖరిని ఖండించింది. ఎఫ్‌బీఐ స్పందన – చైనా చర్యలపై గంభీర అనుమానాలువరుసగా ఘటనలు – ఉద్దేశపూర్వక స్మగ్లింగ్‌కు సంకేతమా? ఒకే వారం వ్యవధిలో చైనా పరిశోధకులపై రెండు స్మగ్లింగ్ కేసులు నమోదవడం వల్ల, ఇది ఉద్దేశపూర్వక చర్యగా ఉండొచ్చని ఎఫ్‌బీఐ అనుమానిస్తోంది. చైనా కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై గంభీర విమర్శలు వెలువడుతున్నాయి. జూన్ 4న మరో చైనీస్ జంట ప్రమాదకరమైన ఫుసేరియం గ్రామినేరియం ఫంగస్‌ను స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడింది. ఈ ఫంగస్ పంటలను నాశనం చేసే లక్షణాలతో ఉండటంతో ఇది ఆగ్రో టెర్రర్ వెపన్‌గా వాడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# రెండు సంస్థలుగా వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ విభజన

వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ వచ్చే ఏడాది (2026) నాటికి రెండు పబ్లిక్ కంపెనీలుగా విడిపోయేందుకు సిద్ధమవుతోంది. ఈ నిర్ణయం సంస్థ వ్యాపార విభాగాలను స్పష్టంగా వేరు చేయడమే లక్ష్యంగా తీసుకున్న చర్యగా చెప్పొచ్చు. తన స్ట్రీమింగ్ సేవల నుంచి కేబుల్ వ్యాపారాన్ని విడతీయనుంది. స్ట్రీమింగ్ అండ్ స్టూడియోస్ కంపెనీలో వార్నర్ బ్రదర్స్ టెలివిజన్, వార్నర్ బ్రదర్స్ మోషన్ పిక్చర్ గ్రూప్, డీసీ స్టూడియోస్, హెచ్‌బీఓ, హెచ్‌బీఓ మ్యాక్స్‌తో పాటు వాటి సినిమా, టెలివిజన్ లైబ్రరీలుంటాయి. వ్యాపార విభజన ద్వారా దృఢమైన ఫోకస్, స్వతంత్ర నిర్వహణ, వృద్ధికి అవకాశం పొందడమే ప్రధాన లక్ష్యం. మీడియా మరియు వినోద రంగంలో ప్రత్యేకీకృత వ్యూహాలతో ఎదగాలనే ప్రయత్నం. గ్లోబల్ మార్గదర్శకంగా మారే అవకాశం ద గ్లోబల్ నెట్‌వర్క్స్ కంపెనీలో యూఎస్‌లోని సీఎన్ఎన్, టీఎన్‌టీ స్పోర్ట్స్; డిస్కవరీ, ఐరోపాలోని అగ్రగామి ఫ్రీటుఎయిర్ ఛానళ్లు, డిస్కవరీ+ స్ట్రీమింగ్ సర్వీస్, బ్లీచర్ రిపోర్ట్ వంటివి ఉండనున్నాయి. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ సీఈఓ డేవిడ్ జస్లావ్ త్వరలో స్ట్రీమింగ్ అండ్ స్టూడియోస్‌కు సీఈఓగా; వార్నర్ బ్రదర్స్ డిస్కవరీకి సీఎఫ్ఓగా ఉన్న గున్నర్ వీడెన్‌ఫెల్స్ భవిష్యత్‌లో గ్లోబల్ నెట్‌వర్క్స్‌కు సీఈఓగా బాధ్యతలు చేపడతారు. వచ్చే ఏడాదిలో పూర్తి కానున్న ఈ విభజన వరకు ప్రస్తుత హోదాల్లోనే వీరు కొనసాగుతారు. వినోద రంగంలో కొత్త పోటీదారుల మాదిరిగా రెండు సంస్థలు ప్రత్యేక మార్కెట్ వృద్ధి చూపే అవకాశముంది. ఇన్వెస్టర్ల దృష్టిలో స్పష్టత, విశ్వసనీయత పెరగవచ్చు.

# దేశంలోనే మొట్టమొదటి టీ స్టాల్: మూడు తరాల చరిత్ర

భారత్–పాకిస్తాన్ సరిహద్దుకు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం, ఇప్పుడు భారతదేశపు మొట్టమొదటి టీ దుకాణానికి నిలయంగా మారింది. భారత్ పాకిస్థాన్ సరిహద్దులో ఓ కుటుంబం గత మూడుతరాలుగా టీషాప్‌ను నిర్వహి స్తోంది. ఈ షాప్‌ను అందరూ భారతదేశపు మొట్టమొదటి టీ దుకాణంగా పిలుస్తుంటారు. అసలు ఎప్పుడు ప్రారంభమైంది? భారతదేశంలోనే మొట్టమొదటి టీ దుకాణంగా పేరొందిన షాపు 1984 కన్నా ముందు నుంచి నడుస్తోంది. దీని యజమాని సురేశ్ సింగ్. అతడి తండ్రి గుర్నామ్ సింగ్, తాత కూడా ఇదే టీ షాప్ నడిపేవారు. పంజాబ్‌లోని ఫజిల్కాలోని అసఫ్‌వాలా గ్రామంలో ఉందీ దుకాణం. తాత – 1965 నుండి సేవ గతంలో భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం ఉండేది. అయినా నేను నా దుకాణాన్ని మూసివేయలేదు. కానీ ఎప్పుడైనా ఏదైనా అవసరమైతే, నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని భారత సైనికులకు చెప్పాను. మా తాత 1984కి ముందే ఈ దుకాణాన్ని నడపడం ప్రారంభించాడు. అప్పటి నుంచి మా కుటుంబంలోని తర్వాతి తరాలు ఈ దుకాణం నడపడంపై శ్రద్ధ చూపుతున్నాయి. దేశంలోని ఏదో ఒక రాష్ట్రం నుంచి కొంత మంది యువకులు సైనిక కవాతును చూడడానికి భారత సరిహద్దుకు వస్తుంటారు. వారు నా షాప్‌లో టీ




తాగినప్పుడు ఒక బోర్డును తయారు చేసి ఇచ్చారు. భారతదేశపు మొదటి టీ షాప్ అని మా దుకాణానికి వారు పేరు పెట్టారు. తొలుత తాను అసఫ్‌వాలా గ్రామంలో ఫంక్చర్ దుకాణం ప్రారంభించానని, తర్వాత టీస్టాల్ ఓపెన్ చేశానని సురేశ్ సింగ్ తండ్రి గుర్నామ్ సింగ్ చెప్పారు. దాదాపుగా 50 ఏళ్ల క్రితం నుంచి టీ దుకాణం ఉందన్నారు. తన తాత 1965, 1971లో జరిగిన ఇండోపాక్ యుద్ధాలను చూశారని వెల్లడించారు. తాను చిన్నప్పటి నుంచి యుద్ధ వాతావరణాన్ని చూస్తూ పెరిగానని అన్నారు. కార్గిల్ యుద్ధంలో అయినా, ఇటీవల భారత్, పాక్ మధ్య జరిగిన యుద్ధంలోనైనా అసఫ్‌వాలా గ్రామం భారత సైన్యానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. యుద్ధం నడుమ టీ సేవ: సైనికులకు అండగానేను భారత్ పాక్ మధ్య జరిగిన 1971లో జరిగిన యుద్ధాన్ని చూశాను. కాల్పుల గురించి తెలియగానే మేము మా కుటుంబంతో కలిసి వేరే గ్రామానికి వెళ్లిపోయాం. తర్వాత మళ్లీ తిరిగి వచ్చాం. గ్రామస్థులు భారత సైన్యానికి సహాయం చేస్తున్నారు. అప్పట్లో పాక్ మా గ్రామాన్ని చుట్టిముట్టినప్పుడు మా తాతలు గ్రామాన్ని ఖాళీ చేశారు. ఇటీవలే అలా జరగలేదు. యుద్ధం ప్రారంభమైనప్పుడు మేము గ్రామాన్ని వదిలి వెళ్లలేదు. భారత సైన్యానికి సహాయం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. సరిహద్దు గ్రామాలలో ముఖ్యంగా భారత్‌పాక్ బార్డర్ గ్రామాల్లో సాయంత్రం నిశ్శబ్దం ఉండటం తరచుగా కనిపిస్తుంది. కానీ అసఫ్‌వాలా గ్రామంలో అలా కాదు. రిట్రీట్ వేడుక తర్వాత పర్యటకుల సందడి ఉంటుంది. ఇక్కడికి వచ్చే టూరిస్టులు సురేశ్ సింగ్ టీ దుకాణానికి వచ్చి టీ తాగుతారు. అలాగే సమోసాలను రుచి చూస్తుంటారు. ఈ టీ స్టాల్ ఒక సెల్ఫీ పాయింట్‌గా కూడా మారిపోయింది. ఈ టీ స్టాల్‌కి కేవలం చాయ్ దుకాణంగా కాకుండా దేశభక్తి, సైనికులకు మద్దతు, కుటుంబ వారసత్వం అనే గౌరవమైన అర్థం కూడా ఉంది. ఇది అసఫ్‌వాలా గ్రామం గర్వకారణం, దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోంది.

వార్త

మన ఆలోచనలు మనల్ని ఎలా తయారు చేశాయో అదే మనల్ని మనం ఏర్పరుచుకున్నాము; కాబట్టి మీరు ఏమనుకుంటున్నారో జాగ్రత్తగా చూసుకోండి. పదాలు ద్వితీయమైనవి. ఆలోచనలు సజీవంగా ఉంటాయి; అవి చాలా దూరం ప్రయాణిస్తాయి.

- స్వామి వివేకానంద

# క్రికెట్ దిగ్గజానికి అరుదైన గౌరవం

**హాల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం లభించడం గర్వంగా ఉంది," అని చెప్పారు.ఇది ఒక మరిచిపోలేని క్షణం,"**



భారత క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీకి అరుదైన గుర్తింపు లభించింది. ఐసీసీ ప్రకటించిన"హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో ఆయన పేరు చేరింది. క్రికెట్ చరిత్రలో ఇది ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది.ఈ ఏడాది ఏడుగురు క్రికెటర్లకు ఈ గౌరవం దక్కింది. ధోనీతో పాటు ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ హెడెన్, దక్షిణాఫ్రికా బ్యాటర్ హాషీమ్ ఆమ్లా కూడా ఇందులో ఉన్నారు. ఇది భారత క్రికెట్‌కి గర్వకారణం.ధోనీ వ్యూహాత్మకతకు ఐసీసీ ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా వ్యవహరించగలగడం అతని ప్రత్యేకత. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని ఐసీసీ పేర్కొంది.అసాధారణ గణాంకాలుఅన్ని ఫార్మాట్లలో కలిపి ధోనీ 538 మ్యాచ్‌లు ఆడారు. మొత్తం 17,266 పరుగులు చేయడం గర్వించదగిన విషయం. వికెట్ల వెనుక నుంచి 829 మంది ఆటగాళ్లను అవుట్ చేశారు. ఇది అద్భుతమైన ఫిట్‌నెస్‌కు నిదర్శనం.ధోనీ నాయకత్వంలో భారత్ మూడు ఐసీసీ కప్పులు గెలుచుకుంది. 2007లో టీ20 వరల్డ్ కప్, 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో చాంపియన్స్ ట్రోఫీ దేశానికి అందించారు. ఇది అతని కెరీర్‌లో కీలక ఘట్టం.వన్డేల్లో అదిరే రికార్డులు ధోనీ పేరిట వన్డేల్లో పలు రికార్డులు ఉన్నాయి. అత్యధిక స్టంపింగ్‌లు (123), అత్యధిక వ్యక్తిగత స్కోరు (183), 200 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేశారు. వీటితో ఆయన స్థాయి స్పష్టమవుతుంది.ధోనీ స్పందన ఈ గౌరవంపై ధోనీ హర్షం వ్యక్తం చేశారు. హాల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం లభించడం గర్వంగా ఉంది," అని చెప్పారు.ఇది ఒక మరిచిపోలేని క్షణం," అని చెప్పారు.2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ధోనీ, ఇప్పటికీ ఐపీఎల్‌లో వెలుగు చూస్తున్నారు. చెన్నై తరఫున దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఆయన పేరు క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.



# మూల పెద్దమ్మ జాతరలో పాల్గొన్న నటుడు మనోజ్, మోనిక దంపతులు



నంద్యాల జిల్లాలో ఈసారి మూల పెద్దమ్మ జాతర వేదికగా సినిమా రంగం మరియు రాజకీయ రంగం కలిసిన వినూత్న దృశ్యం కనిపించింది. ప్రముఖ నటుడు మంచు మనోజ్, తన భార్య భూమా మోనికతో కలిసి జాతరను సందర్శించారు. దోర్నిపాడు మండలం, గోవిందిన్నెలో జరుగుతున్న ఈ ఉత్సవానికి వారు హాజరయ్యారు.మంచు మనోజ్ దంపతులు పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు భక్తులు ఉదయం నుంచే భారీగా వచ్చే పరిస్థితి కనిపించింది.మోనిక రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తిమోనిక, మాజీ మంత్రి భూమా నాగిరెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆమె ఎమ్మెల్యే భూమా అ ఖిలప్రియ సోదరి. రాజకీయ నేపథ్యం ఉన్న మోనికతో పాటు నటుడు మనోజ్ రావడంతో జాతర వేదిక మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.అభిమానులు భారీగా తరలివచ్చారు మనోజ్ ను చూసేందుకు స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వారు ఫోటోలు తీయాలని పోటీ పడ్డారు. మనోజ్, మోనిక ఇద్దరూ వారికి అంగీకరిస్తూ ఆత్మీయంగా పలకరించారు. అభిమానులందరితో మమేకమయ్యారు.వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ఈ సందడి అంతా వీడియోల రూపంలో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. మనోజ్ జాతరలో పాల్గొన్న తీరు, భక్తులను పలకరించిన పద్ధతి నెటిజన్లను ఆకట్టుకుంటోంది. వీడియోలు వైరల్ అవుతుండటంతో జాతర ప్రచారం మరింత పెరిగింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు నికోలస్ పూరన్ రిటైర్మెంట్



29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని ఇన్‌స్టా వేదికగా వెల్లడించాడు. ఎంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని, తనపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు అంటూ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.డియర్ ఫ్యాన్స్ చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది.ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం,ఇవన్ని నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు.నమ్మకం నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ వెస్టిండీస్ క్రికెట్ పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమైన విజయాలు అందుకోవాలని కోరుకుంటా.అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.హాఫ్ సెంచరీలు పాకిస్థాన్‌తో 2016లో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్ తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్ 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.టాప్ స్కోరర్ 2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంక పై తొలి సెంచరీ సాధించిన పూరన్ నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.వెస్టిండీస్ టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్ టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.

# సితారే జమీన్ పర్ సినిమాపై సుధా మూర్తి ప్రశంసలు






బాలీవుడ్ నటుడు ఆమీర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమాపై ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, ప్రముఖ రచయిత్రి, రాజ్యసభ సభ్యురాలు సుధా మూర్తి ప్రశంసలు కురిపించింది.ఈ చిత్రం తన ఆలోచనలను మార్చేసిందని, ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా అని ఆమె చెప్పుకొచ్చింది.బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. సబ్ కా అప్న నార్మల్ అనేది ఉపశీర్షిక. ఆర్‌ఎస్ ప్రసన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటిస్తున్నారు.ప్రత్యేక ప్రీమియర్ ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకుల కోసం ప్రత్యేక ప్రీమియర్ ను ప్రదర్శించారు మేకర్స్.ఈ ప్రీమియర్‌లో ప్రముఖ రచయిత్రి, రాజ్యసభ సభ్యురాలు సుధా మూర్తి కూడా పాల్గొంది. అయితే ఈ సినిమా చూసిన అనంతరం సుధా మూర్తి భావోద్వేగానికి గురైంది.

# అక్రమ బంగారం స్మగ్లింగ్‌పై ప్రభుత్వం చర్యలు

2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నులు (3400 కిలోల) అక్రమ బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా చేసినట్లు తెలిపారు. ఢిల్లీలో కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడించారు. ఇప్పుడు అక్రమంగా రవాణా



చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని ద్వారా శుద్ధి చేసి ఆపై అందజేస్తారు అని సీతారామన్ అన్నారు. ప్రతివారం భారీ స్మగ్లింగ్ కేసులు వెలుగులోకి వస్తున్నా, సరిహద్దు పూర్తిగా కాపాడడం ఇంకా సవాలుగా ఉంది. ప్రభుత్వం స్వాధీనం చేసిన బంగారాన్ని బంగారు నిల్వలకు చేర్చుతోంది. ద్రవీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది.
2023-24 సీజర్ సమాచారం 2023-24లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది. అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవ్యీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవ్యీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది.

# బయటకి వచ్చిన వార్ 2లో ఎన్టీఆర్ లుక్


**వార్ 2లో ఎన్టీఆర్ లుక్:** స్టైలిస్ట్ అనైతా ష్రాఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు భారతీయ సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ యాక్షన్ చిత్రం వార్ 2పై దేశవ్యాప్తంగా అంచనాలు తారాస్థాయికి చేరాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో యంగ్ టైగర్ లుక్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయన పాత్ర డిజైనింగ్, స్టైలింగ్ ఎలా ఉండబోతుందనే విషయంలో అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ క్రమంలో, సినిమాకు స్టైలిస్ట్‌గా పనిచేస్తున్న ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అదాజానియా, విగిలి లుక్ గురించి, ఆయనతో పనిచేసిన అనుభవం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. విగిలి ప్రదర్శించే సహజమైన బలాన్ని, పౌరుషాన్ని నిలుపుతూనే, ఆయన పాత్రకు వాస్తవికతను జోడించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఒక నటుడి వ్యక్తిత్వాన్ని, పాత్రకు సరిపోయేలా డిజైన్ చేయడంలో స్టైలిస్ట్‌ల పాత్ర ఎంత కీలకమో అనైతా వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి. ఎన్టీఆర్ లాంటి స్టార్‌తో పనిచేయడం ఒక సవాలుతో కూడుకున్నదని, కానీ అదే సమయంలో అది ఒక గొప్ప అవకాశమని ఆమె పేర్కొన్నారు.ఎన్టీఆర్ వ్యక్తిత్వం: ఓ విద్యుత్ ప్రవాహంలాంటి శక్తి"వార్ 2 కోసం ఎన్టీఆర్‌తో తొలిసారి పనిచేయడం ఒక కొత్త అనుభూతినిచ్చిందని, అదొక అద్భుతమైన ఆనందాన్ని ఇచ్చిందని అనైతా తెలిపారు. ఎన్టీఆర్ గదిలోకి అడుగుపెడితే చాలు, అక్కడున్న ప్రతి ఒక్కరిలో ఓ విద్యుత్ ప్రవాహంలాంటి శక్తి సంచరిస్తుంది. అది ఆర్భాటంగానో, కావాలని ప్రదర్శించేదిగానో ఉండదు, అదొక అయస్కాంత శక్తి లాంటిది" అని ఆమె వివరించారు. కేవలం తన ఉనికితోనే వాతావరణాన్ని ఉత్తేజపరిచే అరుదైన సామర్థ్యం ఆయన సొంతం. ఆ తర్వాత ఆయన చిరునవ్వు, ఆప్యాయత, తాను పోషిస్తున్న పాత్ర పట్ల ఆయనకున్న లోతైన, ప్రశాంతమైన ఆత్మవిశ్వాసం మనల్ని కట్టిపడేస్తాయి. తాను ఎవరో ఆయనకు మొదటి నుంచే స్పష్టంగా తెలుసు" అని అనైతా ప్రశంసించారు.పాత్రకు వాస్తవికత: మానవ యంత్రంలా కనిపిస్తారు"ప్రముఖ ఫిల్మ్‌మేకర్ హోమీ అదాజానియా భార్య అయిన అనైతా..ఎన్టీఆర్ లుక్ గురించి వివరిస్తూ ఆయన లుక్‌ను వాస్తవికతకు దగ్గరగా ఉంచాలనుకున్నాను. అదే సమయంలో ఆయన అప్రయత్నంగా ప్రదర్శించే ఆ తిరుగులేని బలాన్ని, పౌరుషాన్ని నిలబెట్టుకోవాలి. ఆయన ఉనికిలో ఒక విధమైన సహజత్వం ఉంటుంది. ఒక నిర్దిష్ట లక్ష్యం కోసం పనిచేసే మానవ యంత్రంలా ఆయన కనిపిస్తారు" అని అన్నారు. ఈ భావననే శక్తివంతమైన, నిరాడంబరమైన వార్డ్‌రోబ్‌గా మార్చాం. లెదర్, రగ్డ్ జాకెట్లు, బలమైన సిల్హౌట్‌లు ఉపయోగించాం" అని ఆమె తెలిపారు.
**స్టైలింగ్‌లోనిరాడంబరత్వం:** సూటిగా,ప్రభావవంతంగా"ఎన్టీఆర్ స్టైలింగ్‌లో ఎలాంటి అనవసరపు హంగులు, ఆర్భాటాలు ఉండవని అనైతా స్పష్టం చేశారు.కేవలం తన పని తాను చూసుకుపోయే వ్యక్తిత్వం ఆయనది. ఆయన స్టైలింగ్ కూడా దీన్నే ప్రతిబింబిస్తుంది. సూటిగా, ప్రభావవంతంగా, ఎలాంటి మొహమాటం లేకుండా ఉంటుంది" అని ఆమె వివరించారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ పాత్ర స్వభావాన్ని, దాని డిజైనింగ్ ఫిలాసఫీని స్పష్టం చేస్తాయి. వార్ 2లో



ఎన్టీఆర్ పాత్ర చాలా సీరియస్‌గా, లక్ష్యంపై పూర్తి దృష్టితో ఉంటుందని ఇది సూచిస్తుంది. అనవసరమైన అలంకరణలు లేకుండా, పాత్రకు తగిన బలాన్ని, ఆకర్షణను జోడించే విధంగా స్టైలింగ్ ఉంటుందని అనైతా చెప్పారు. ఇది సినిమాలోని యాక్షన్ సన్నివేశాలకు, పాత్ర యొక్క తీవ్రతకు మరింత బలాన్ని చేకూరుస్తుందని భావిస్తున్నారు.వార్ 2 విశేషాలు: విడుదల తేదీ, స్టార్ కాస్ట్‌ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. వార్ 2లో ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు ఒకరినొకరు ఢీకొట్టబోతున్నారు. ఈ ఇద్దరు స్టార్ హీరోల మధ్య యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలవనున్నాయి. కియారా అద్వానీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 14న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన వార్ చిత్రానికి ఈ మూవీ సీక్వెల్ అన్న విషయం తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో, యశ్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా నిర్మించిన ఆ యాక్షన్ థ్రిల్లర్, వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో ఇది మూడవ చిత్రంగా నిలిచింది. అందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించగా, వాణీ కపూర్, అశుతోష్ రాణా కీలక పాత్రల్లో నటించారు. దారి తప్పిన తన మాజీ మెంటార్‌ను అంతమొందించేందుకు నియమితుడైన ఒక భారతీయ రా ఏజెంట్ కథ అది.

# ఆర్సీబీ ఘటనలో సీల్డ్ కవర్‌లో నివేదికకు ప్రభుత్వానికి హైకోర్టు ఓకే


బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఇటీవల జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన కర్ణాటకను కలచివేసింది. జూన్ 4, 2025న ఐపీఎల్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన బహిరంగ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అయితే, తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, గేట్ల వద్ద ఏర్పడిన గందరగోళం, మరియు జనసందోహాన్ని సమర్థవంతంగా నియంత్రించడంలో విఫలమవడం వల్ల తీవ్రమైన తొక్కిసలాట చోటు చేసుకుంది.జూన్ 4వ తేదీన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద అశేష జనసందోహం పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, చాలా మంది గాయపడ్డారు. ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు, పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే.సీల్డ్ కవర్‌లో నివేదిక - ప్రభుత్వ అభ్యర్థనకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ఈ కేసు నేపథ్యంలో, జూన్ 10న జరిగిన విచారణ సందర్భంగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి వి. కామేశ్వర్ రావు, జస్టిస్ సి.ఎమ్. జోషిలతో కూడిన ధర్మాసనం ముందు అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి తమ వాదనలు వినిపించారు. ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఇప్పటికే ఒక న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, నెల రోజుల్లోగా ఆ కమిషన్ నివేదిక






సమర్పించనుందని ఆయన కోర్టుకు తెలిపారు.ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, కోర్టు జోక్యంఈ ఘోర దుర్ఘటన నేపథ్యంలో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు హైకోర్టులో దాఖలయ్యాయి. కేసుకు సంబంధించి బెయిల్ హియరింగ్‌లు కూడా జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో కోర్టులో ఏవైనా వాంగ్మూలాలు ఇస్తే, వాటిని నిందితులు తమకు అనుకూలంగా వాడుకునే అవకాశం ఉందని శెట్టి వివరించారు. అందువల్ల ప్రభుత్వ స్పందనను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఏజీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం అందుకు అంగీకరిస్తూ విచారణను వాయిదా వేసింది పోలీస్ అధికారులపై చర్యలు, బాధ్యతల పరిశీలన ఈ దుర్ఘటన నేపథ్యంలో సంబంధిత పోలీస్ అధికారులను సస్పెండ్ చేసినట్లు కూడా ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, జోక్యం చేసుకోవాలంటూ వస్తున్న అభ్యర్థనల నేపథ్యంలో ఈ కేసుపై తదుపరి విచారణను కర్ణాటక హైకోర్టు జూన్ 12న చేపట్టనుంది.

# టీ20 క్రికెట్‌లో అరుదైన రనౌట్




మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీలో ఒక అరుదైన, ఆశ్చర్యకర రనౌట్ ఘటన క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించింది. పునేరి బప్పా, రాయిగడ్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన జరిగింది. పునేరి జట్టు కీపర్ సూరజ్ షిండే అద్భుతమైన త్రో చేశాడు.అయితే ఆ బంతి రెండు వైపుల ఉన్న వికెట్లను తాకింది. స్ట్రయికర్‌తో పాటు నాన్ స్ట్రయికర్ ఎండ్‌లోనూ బంతి వికెట్లను కూల్చింది. ఈ యాక్షన్‌లో నాన్ స్ట్రయిక్ బ్యాటర్ స్టన్నింగ్ రీతిలో రనౌట్ అయ్యాడు. ఈ సంఘటన రెండో ఇన్నింగ్స్ ఫస్ట్ ఓవర్‌లోనే చోటుచేసుకున్నది.నాన్ స్ట్రయికర్ మొదట బ్యాటింగ్ చేసిన పునేరీ జట్టు 202 రన్స్ చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన రాయిగడ్ జట్టుకు తొలి ఓవర్‌లోనే ఝలక్ తగిలింది. స్ట్రయికర్ బ్యాటర్ సిద్దేశ్ వీర్ బంతిని ఆన్‌సైడ్ దిశగా ఆడాడు. అయితే ఆ బంతిని అందుకున్న కీపర్ స్ట్రయికర్ దిశగా విసిరాడు. ఆ బంతి వికెట్లను తాకుతూ నాన్ స్ట్రయికర్ దిశగా వెళ్లింది. అయితే బంతి వికెట్లను తాకేలోగా స్ట్రయికర్ క్రీజ్‌లోకి వచ్చేశాడు. ఇక నాన్ స్ట్రయికర్ మాత్రం క్రీజ్‌లో అడుగుపెట్టలేకపోయాడు. ఫస్ట్ స్ట్రయికర్ వద్ద స్టంప్స్‌ను కూల్చి ఆ తర్వాత నాన్‌స్ట్రయికర్ వద్ద కూడా స్టంప్స్‌ను పడేయడంతో అనూహ్య రీతిలో నాన్ స్ట్రయికర్ రనౌట్ అయ్యాడు. దురదృష్టవశాత్తు ఓపెనింగ్ బ్యాటర్ హర్ష్ మోగవీర ఔట్ అయ్యాడు. ఆ ఔట్‌కు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది.క్రికెట్‌లో ఇలా బంతి రెండు వైపుల ఉన్న వికెట్లకు తగిలి ఔటైన ఘటన చోటుచేసుకోవడం చాలా అరుదు. ఈ మ్యాచ్‌లో పునేరీ జట్టు 99 రన్స్ తేడాతో నెగ్గింది. రనౌట్ చేసిన షిండే ఈ మ్యాచ్‌లో 12 బంతుల్లోనే 40 రన్స్ స్కోర్ చేశాడు. అయితే గతంలోనూ టీ20 క్రికెట్‌లో ఇలాంటి ఘటన ఒకటి చోటుచేసుకున్నది. 2022లో జరిగిన బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో ఆండ్రూ రస్సెల్ ఇలాగే ఔటయ్యాడు.